## ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలి

కోహీర్, డిసెంబర్ 28 : ప్రభుత్వ పథకాలను పొందేందుకు దరఖాస్తు చేయనున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని కొత్తూర్(డి) గ్రామంలో చేపట్టిన దరఖాస్తుల ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుదారులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పాలని సూచించారు. వచ్చేనెల ఆరో తేదీ వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ప్రజలు కూడా గందరగోళానికి గురికావద్దన్నారు. కార్యక్రమంలో డీసీవో తుమ్మప్రసాద్, ఎంపీడీవో సుజాతనాయక్, ఎంపీవో రఘు, ఏవో నవీన్‌కుమార్, వైద్యాధికారి నవీన్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ మనీశ్, సర్పంచ్ పూలమ్మ, ఎంపీటీసీ మల్లన్న పాల్గొన్నారు.



దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

## ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

కోహీర్, డిసెంబర్ 28 : మండలంలోని వెంకటాపూర్‌లో నూతనంగా నిర్మించిన ఊరడమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు గురువారం ఏర్పాట్లు చేశారు. ఊరడమ్మ విగ్రహంతో పాటు ఆలయ శిఖరం, గణపతి, నదర్ లింగమయ్య, తదితర విగ్రహాలకు జలాదివాసం, ధాన్యాదివాసం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో హోమం చేశారు. శుక్రవారం ఊరడమ్మ ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్, మాజీ సర్పంచులు మల్లికార్జున్, అంజయ్య, మాజీ ఎంపీటీసీలు మాణయ్యగౌడ్, పార్వతమ్మ, బీఆర్‌ఎస్ నాయకులు రాజు, అంజయ్య గౌడ్, అశోక్, ప్రకాశ్ పాల్గొన్నారు.



విగ్రహాలకు జలాదివాసం నిర్వహిస్తున్న భక్తులు

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

న్యాల్‌కల్, డిసెంబర్ 28: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై గురువారం మండలంలోని మిర్జాపూర్(బీ), ఖలీల్‌పూర్ గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలపై వీడియో ప్రదర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులు మాట్లాడు తూ కేంద్ర పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండలంలో ని, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అంజమ్మ, జగదంబ, నిర్మల, జగన్నాథ్ రెడ్డి, మండల అధికారులు నృపేన్ చక్రవర్తి, అజింక్యా, మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శులు శిల్ప, గాయత్రీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY**

O.S.No. 152 OF 2023

BETWEEN:

J.Srikanth … Petitioner/Plaintiff

AND

L.Srinivas Reddy and others … Respondents/Defendants

To

1.Laxmareddygari Srinivas Reddy S/o Late Shiva Reddy Aged about 72 years, Occ; agriculture,

2. L.Purushotham Reddy S/o Shiva Reddy, Aged about 57 years, Occ: agriculture Both are R/o Cheriyal Village, Kandi Mandal, Sangareddy District.

**NOTICE**

Take notice that the above named petitioner filed a suit against you and others for Declaration and recovery of possession in respect of the suit schedule property on the file of principal Junior Civil Judge at Sangareddy. The said case is posted to 05-01-2024 at 10-30 A.M for your appearance by person or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

**// BY ORDER OF COURT //**

**G.ANAND KUMAR**

Advocate,

Sangareddy.




కల్హేర్ : ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



బొల్లారం : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తులు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి



జహీరాబాద్ : జాడిమాల్కాపూర్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

# ‘ప్రజాపాలన’ దరఖాస్తులు షురూ

- **బారులుదీరిన ప్రజలు**
- **ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిన అధికారులు**
- **జనవరి 6వ తేదీ వరకు గడువు**

బొల్లారం, డిసెంబర్ 28: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి, కమిషనర్ సంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 1 వార్డులో 454, 12వ వార్డులో 211, 19వ వార్డులో 252 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ చేరేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం జనవరి 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం కమిషనర్ సంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు వార్డుల్లో ఏర్పాటు చేసిన ఆయా కౌంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పురుషులకు, మహిళలకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా మొదటి రోజు మూడువార్డుల్లో కలిపి దాదాపు 917 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు.

**జిరాక్స్ పత్రాలు చెల్లవు : మున్సిపల్ కమిషనర్**

ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం అందించే దరఖాస్తు పత్రాలను మాత్రమే పూరించి దరఖాస్తులు సమర్పించాలని బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి పట్టణ ప్రజలకు సూచించారు. జిరాక్స్ షాపుల నుంచి తీసుకువచ్చే పత్రాలను ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించమని చెప్పారు. వివరాలతో పూరించిన దరఖాస్తు పత్రాలతోపాటు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లను విధిగా జతచేయాలని సూచించారు.

**అధికారులు లేని కౌంటర్లు**

ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. మండలంలోని చెరాగ్‌పల్లిలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో నంబర్ 8ని ఏర్పాటు చేసి అక్కడ దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులను నియమించలేదు. దీంతో కౌంటర్ ఖాళీగా ఉండడంతో ప్రజలు దరఖాస్తులు ఎక్కడ ఇవ్వాలో తెలియక ఆందోళనకు గురయ్యారు.

**ప్రజా పాలనకు 300 దరఖాస్తులు**

కొండాపూర్, డిసెంబర్ 28 : కొండాపూర్ మండలంలో గురువారం గిర్మాపూర్, గారకుర్తి, మల్లేపల్లి, సీహెచ్ గోప్లారం గ్రామల్లో నిర్వహించిన ప్రజాపాలనకు 300 దరఖాస్తులు వచ్చాయని కొండాపూర్ ఎంపీడీవో మధులత తెలిపారు. ప్రభుత్వం నూతనంగా అందించనున్న ఆరు గ్యారెంటీల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

**అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ**

సదాశివపేట, డిసెంబర్ 28 : ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీలకు గురువారం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పట్టణంలోని 1వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి**

మునిపల్లి, డిసెంబర్ 28: ప్రజాపాలన సభను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. గురువారం మండలంలోని చీలపల్లి, కల్లపల్లి-బేలూర్, మక్తక్యాసారం, గార్లపల్లి గ్రామాల్లో సభలను నిర్వహించారు.

**గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ**

కోహీర్, డిసెంబర్ 28: మండలంలోని కొత్తూర్(డి), చింతల్‌ఘాట్, గురుజువాడ, రాజనెల్లి గ్రామాల్లో గురువారం ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు ఆరు పథకాల కోసం నింపిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందించి రశీదులను పొందారు.

**గ్రామాల్లో ‘ప్రజాపాలన’ దరఖాస్తుల స్వీకరణ**

గుమ్మడిదల, డిసెంబర్ 28: ‘ప్రజాపాలన’ కార్యక్రమాన్ని జడ్పీటీసీ కుమార్‌గౌడ్, తహసీల్దార్ గంగాభవానీ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో దయాకర్‌రావు ప్రారంభించారు. మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**లోటుపాట్లను సవరిస్తూ లబ్ధి చేకూర్చాలి**

నారాయణఖేడ్, డిసెంబర్ 28: అర్హులకు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రజాపాలన ప్రక్రియ కొనసాగించాలని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పంచగామ, సంజీవన్‌రావుపేట్ గ్రామాలతోపాటు నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. దరఖాస్తులో జరిగిన లోపాలకారణంగా అర్హులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం వెంటనే గ్రామాలకు వచ్చి దరఖాస్తులను సమర్పించాలన్నారు.

**బారులుదీరిన జనం..**

రామచంద్రాపురం, డిసెంబర్ 28: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి అధికారులు గురువారం దరఖాస్తుల స్వీకరించారు. భారతీనగర్‌లో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, ఆర్సీపురంలో కార్పొరేటర్ పుష్పానగేశ్, తెల్లాపూర్‌లో చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి ప్రజాపాలన కేంద్రాలను ప్రారంభించారు. ప్రతి కేంద్రంలో అధికారులు ఐదు కౌంటర్లను ఏర్పాటు చేశారు. మొదటిరోజు తెల్లాపూర్‌లోని 1,2వ వార్డుల్లో మొత్తం 376 దరఖాస్తులు రాగా, భారతీనగర్‌లో 796, ఆర్సీపురంలో1,311దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

**రేషన్‌కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు**

హత్నూర, డిసెంబర్ 28: మండలంలో దౌల్తాబాద్, లింగాపూర్, గుండ్లమాచునూర్ గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. రేషన్‌కార్డులు కలిగిన కుటుంబాలు దరఖాస్తులను అధికారులకు సమర్పించగా, రేషన్‌కార్డుల్లేని ప్రజలు ఆందోళనకు గురయ్యారు. తాము ఎలా దరఖాస్తు చేసుకోవాలని అధికారులను అడగడంతో ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగిన కుటుంబాల నుంచి మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని రేషన్‌కార్డులు లేనివారు నూతనంగా రేషన్‌కార్డు కోసం తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు.

**ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి**

అమీన్‌పూర్, డిసెంబర్ 28: ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలో ఆయన ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయనున్న 6 గ్యారెంటీలను ప్రజాపాలనలో భాగంగా అందిస్తున్నామని చెప్పారు.

**ప్రజా పాలన దరఖస్తుల స్వీకరణ**

ఝరాసంగంతోపాటు కుప్పానగర్, కక్కర్‌వాడ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుంచి తహసీల్దార్ సంజీవరావు దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీపీ దేవదాసు, సర్పంచ్ లక్ష్మీబాయి పాల్గొన్నారు.

### తొలి రోజు దరఖాస్తులు సరిపోక గందరగోళం

జిన్నారం, డిసెంబర్ 28: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణను గురువారం అధికారులు ప్రారంభించారు. గడ్డపోతారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి సతీశ్‌రెడ్డి, ఎంపీపీ రవీందర్‌గౌడ్, సర్పంచ్ ప్రకాశ్‌చారి, ప్రజాప్రతినిధులులతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనప్పుడు కార్యక్రమం పెట్టడం వల్ల ప్రయోజనం లేదని గడ్డపోతారం గ్రామానికి చెందిన మాణిక్యం అన్నారు. దీనిపై మండల ఇన్‌చార్జి, డీఎల్‌పీవో సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో రాములు స్పందించి దరఖాస్తులైతే చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

### కాంగ్రెస్ సభగా మారిన ప్రజాపాలన

జహీరాబాద్, డిసెంబర్ 28: ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నది. గురువారం మొగుడంపల్లి మండలంలోని జాడిమాల్కాపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన కాంగ్రెస్ సభగా మారిందని పలువురు ఆరోపించారు. సభ వేదికపై మండల పరిషత్ అధ్యక్షురాలు ప్రియాంక, ఎంపీడీవో మహేశ్ ఉండగా వారితోపాటు కాంగ్రెస్ నాయకులు గుండారెడ్డి, మక్సూద్ అహ్మద్ ఉండి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ వేదికపై ప్రజాప్రతినిధులు, అధికారులు ఉండవల్సి ఉండగా కాంగ్రెస్ నాయకులు ఉండి సభ నడిపించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజాపాలన కాదు.. కక్షపూరిత పాలన

ఝరాసంగం, డిసెంబర్ 28: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపరిపాలన కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. గురువారం మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని, ఈ విషయంలో అధికారులకు సరైన ఆదేశాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆరు గ్యారెంటీలకు ముఖ్యమైనది రేషన్‌కార్డు, కార్డులేని కుటుంబాలు ఆరు గ్యారెంటీల పథకాలపై అయోమయానికి గురవుతున్నాయన్నారు.



కొండాపూర్ : గిర్మాపూర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీడీవో మధులత



సదాశివపేట : దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ